



## ఇందిరమ్మ ఇండ్లతో పేదల

# సొంతింటి కల సాకారం

**ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**



**సుల్తానాబాద్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** పేదల ముఖాల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పేర్కొన్నారు. ఎలిగేడు మండలం బురహన్మియపేట గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

2




# ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ జయకేతనం

# రాష్ట్రస్థాయిలో అగ్ర మార్కులు

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 12( ప్రజాజ్యోతి )**

నేడు ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలు అన్ని విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబర్చాయి. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటుకున్నాయి.సీనియర్ ఇంటర్మీడియట్ MPC విభాగంలో కె. పల్లవి, జి. హైంధవి, డి. ప్రణవి, వై. శ్రీనిత్యలు ఒక్కొక్కరు 996 మార్కులు

2

## పోచమ్మ తల్లి పునఃప్రతిష్ఠలో ఎమ్మెల్యే

- శివాలయానికి గ్రానైట్ రాయి అందిస్తానని హామీ
- ఎమ్మెల్యే చేతుల మీదుగా డీమార్ట్ ప్రారంభం

2



## మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుకు జన్మ దిన శుభాకాంక్షలుతెల్పిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,ఏప్రిల్,12:ప్రజాజ్యోతి**

వేములవాడ పట్టణ ప్రథమ పౌరుడు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు జన్మదినం సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆయనకు ప్రత్యేక ఆశీస్సులు అందజేశారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన ఒక శుభకార్యానికి హాజరైన

2



## ఇంటర్ ఫలితాల్లో ఎస్విజెసి ప్రభంజనం

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 12( ప్రజాజ్యోతి )**

విద్యార్థుల ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేస్తున్న ఎస్విజెసి కళాశాలలు ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాలలో విశేష ప్రతిభ కనబర్చాయి. తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన ఫలితాలలో ఎస్విజెసి విద్యాసంస్థలు రాష్ట్ర స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించి,

2

## రైతులకుపరిహారం అందజేసి కాలువల పనులు పూర్తి చేస్తాం

**రైతులు ఆయిల్ ఫామ్ ను సాగు చేయాలి**

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**చిగురుమామిడి/ఏప్రిల్ 12ప్రజా జ్యోతి :**గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు త్వరలోనే పరిహారం అందజేసి కాల్వల పనులు పూర్తి చేస్తామని,అందుకు

2

# పోచమ్మ తల్లి పునఃప్రతిష్ఠలో ఎమ్మెల్యే

**కొడిమ్యాల, ఏప్రిల్ 12,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటించారు. ఈ సందర్భంగా డిమార్ట్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించారు. అనంతరం శ్రీ లోకమాత పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన పునఃప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్వయంగా వడ్డించారు. శివాలయం పునఃప్రతిష్ట నిధుల కొరతతో పెండింగ్‌లో ఉందని భక్తులు తెలియజేయగా, అవసరమైన గ్రానైట్ రాయిని సొంత నిధులతో అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు ఊట్కూరి నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండూరి రాజేష్, నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి, చిలువేరి నారాయణ, మాజీ ఎంపీపీ మేనేని స్వర్ణలతరాజ నర్సింగరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కడారి మల్లేశం, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుకు జన్మ దిన శుభాకాంక్షలుతెల్పిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

(మొదటి పేజీ తరువాయి)

ఆది శ్రీనివాస్, అక్కడ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకల గురించి తెలుసుకుని పుల్కం రాజును సాదరంగా పిలిచి ఆత్మీయ ఆలింగనంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుల్కం రాజును శాలువాతో ఘనంగా సత్కరించిన ఆది శ్రీనివాస్, స్వయంగా తన చేతులతో మిఠాయి తినిపించి ఆశీర్వదించారు. వేములవాడ క్షేత్ర పాలకుడు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అపారమైన కృపాకటాక్షాలు పుల్కం రాజుపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని, పట్టణ అభివృద్ధిలో మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటూ, పట్టణ ప్రగతికి ఆయన చేస్తున్న కృషిని ఆది శ్రీనివాస్ అభినందించారు. రాబోయే రోజుల్లో పుల్కం రాజు రాజకీయంగా మరింత ఎదిగి, ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ప్రభుత్వ విప్ స్వయంగా దగ్గరుండి చైర్మన్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలపడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వెంట మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా గుజ్జుల రవళి-విజేందర్ రెడ్డి, బొంగోని రమ-సంపత్, గుజ్జుల లావణ్య-ప్రశాంత్ రెడ్డి కుటుంబాలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ఇండ్లను ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.తదుపరి గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే, నర్సాపూర్ గ్రామంలోకూడా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పేదలను మభ్య పెట్టి ఇళ్ల విషయంలో అన్యాయం చేసిందని విమర్శించారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో ఒక్కో ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని కొనియాడిన ఆయన, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చివరి దశకు చేరుకుందని, అర్హులైన అందరికీ తదుపరి దశలో ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి బీమా సదుపాయం కల్పించేలా ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ పథకాన్ని జూన్ 2న ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలు, దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాల పంపిణీ వంటి చేపడుతున్నట్లు చెప్పారు.

రైతులు ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించిన ఆయన, పంట మార్పిడి ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపు రజిత లక్ష్మ రెడ్డి, నర్సాపూర్ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు తదితరులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ జయకేతనం రాష్ట్రస్థాయిలో అగ్ర మార్కులు

(మొదటి పేజీ తరువాయి)



సాధించి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విభాగంలో 15 మంది విద్యార్థులు 995 పైగా, 202 మంది 990 పైగా మార్కులు సాధించడం విశేషం.BiPC విభాగంలో ఆర్. వైష్ణవి, కె. హారిక, నభిలాతాహేన్, ఎస్. బ్రహ్మణి, ఎస్. ఐశ్వర్యలు 995 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రగాములుగా నిలిచారు. ఈ విభాగంలో 38 మంది విద్యార్థులు 990 పైగా మార్కులు సాధించారు.MEC విభాగంలో కె. మానస 988 మార్కులు సాధించగా, CEC విభాగంలో పి. బావోజ్ఞ 987 మార్కులు సాధించారు. ఈ విభాగాల్లో కూడా 970 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉంది.జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో MPC విభాగంలో డి. వినిష, జి. అక్షరలు 469 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. 61 మంది విద్యార్థులు 468 పైగా, 176 మంది 467 పైగా మార్కులు సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. BiPC విభాగంలో ఎస్. జాగృతి, ఏ. హస్విత, ఖాన్సా అలియా, జి. కావ్యశ్రీలు 439 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారు. అదేవిధంగా MEC విభాగంలో ఏం. మహాలక్ష్మి 493 మార్కులు, CEC విభాగంలో వి. ధీక్షిత, అనామ్ మెహ్రూజ్‌లు 494 మార్కులు సాధించారు.

నాణ్యమైన బోధన, పటిష్ట ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషి వల్లే ఈ ఘనవిజయం సాధ్యమైందని సంస్థ యాజమాన్యం తెలిపింది. ఇటీవల ప్రకటించిన ఐఐటీ మెయిన్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు రాణించారని, రాబోయే నీట్, ఎంసెట్ ఫలితాల్లో విశేష విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంటర్ ఫలితాల్లో మార్కులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించింది.

# ఇంటర్ ఫలితాల్లో ఎస్‌విజెసి ప్రభంజనం

(మొదటి పేజీ తరువాయి)

అత్యధిక ఉత్తీర్ణత సాధించిన కళాశాలగా నిలిచాయని సంస్థ సెక్రటరీ, ప్రైవేట్ విద్యాసంస్థల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి మహేందర్ రెడ్డి తెలిపారు.ఒకటి లేదా రెండు ర్యాంకులు సాధించడం గొప్ప విషయం కాదని, అత్యధిక ఉత్తీర్ణత సాధించడం ద్వారా ప్రతి విద్యార్థికి, వారి తల్లిదండ్రులకు న్యాయం చేయడమే ముఖ్యమని ఆయన అన్నారు. గత 25 సంవత్సరాలుగా కార్పొరేట్ సంస్థలకు సాటిగా నిలుస్తూ, సాధారణ కళాశాలగా ప్రారంభమై అసాధారణ ఫలితాలు సాధించడం ఎస్‌విజెసి ప్రత్యేకత అని పేర్కొన్నారు.నైపుణ్యం కలిగిన అధ్యాపక బృందం, నిబద్ధతతో పనిచేసే మేనేజ్‌మెంట్, క్రమశిక్షణ గల విద్యార్థులు, సహకరించిన తల్లిదండ్రుల కారణంగా ప్రతి సంవత్సరం ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని ఆయన కొనియాడారు.ఈ ఏడాది ఫలితాలలో ద్వితీయ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో 994, 992, 991 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరం MPCలో 468, 467, 466 మార్కులు, BiPCలో 435, 434 మార్కులు, CECలో 490, 489 మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌విజెసి విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, డైరెక్టర్లు కాంతాల రామ్ రెడ్డి, మేడ వెంకట వరప్రసాద్, సింహాచల హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి తదితరులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రైతులకుపరిహారం అందజేసి కాలువల పనులు పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి రైతు సహకరించాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కోరారు.ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ స్కూళ్లలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.అనంతరం చిగురుమామిడి రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రికరణ పథకం 2025,2026 రైతులకు వచ్చిన వ్యవసాయ పనిముట్లు,యంత్రాలను పంపిణీ చేశారు.అవసరం ఉన్న,అర్హత కలిగిన ప్రతి రైతుకు సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.5ఎకరాల పైన ఉన్న రైతులు ఆయిల్ ఫాం సాగు చేయాలని,చిన్న గ్రామాల్లో 50ఎకరాలు పెద్ద గ్రామాల్లో వంద ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు కోతులు,పకృతితో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అవసరమైతే నర్మెట ఆయిల్ ఫ్యాన్ ఫ్యాక్టరీని విజిట్ చేయాలని కోరారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు రావాలంటే పిల్ల పాపలతో వచ్చి తీసుకెళ్లే పరిస్థితి ఉండేదని,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనువెంటనే చెక్కులను అందజేస్తున్నామని పేర్కొన్నారు.హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు జరిగే నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలని,ప్రస్తుత వేసవికాలంలో రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకాడే,ఆర్డీవో మహేష్ కుమార్,మార్కెట్ కమిటీ



చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సర్పంచ్ ఆకారం భవాని శివప్రసాద్,తాహశీల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్,పలు గ్రామాల సర్పంచులు రాజ్ కుమార్ గౌడ్,రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, శిరీష వెంకటరమణారెడ్డి,కొంకట మౌనిక,కవిత వెంకటేశం,అలవాల శంకర్,,అల్లేపు సంపత్, లక్ష్మీ మురారి రెడ్డి,గూళ్ల రజిత రాజు,మాజీజెడ్పిటిసి గీకురు రవీందర్,చిట్టుమల్ల రవీందర్,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బార్లను తలపిస్తున్న పర్మిట్ రూమ్స్

- **నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూముల్లో సిట్టింగ్లు**
- **మాంసాహార విక్రయంతో బార్‌ల మాదిరి నిర్వహణ**
- **నివాస ప్రాంతాల్లో శాంతిభద్రతలకు భంగం**
- **అధికారుల నిర్లక్ష్యంపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు**



**రామగిరి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని రిటైల్ మద్యం దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన పర్మిట్ రూములు నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ బార్ అండ్ రెస్టారెంట్లకు పోటీగా మారిపోతున్నాయి. ప్రభుత్వం పరిమిత స్థలంలో, మద్యం కొనుగోలు చేసిన వ్యక్తి తాగి వెంటనే వెళ్లిపోవడానికి మాత్రమే అనుమతులు ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పూర్తిగా విరుద్ధ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రిటైల్ మద్యం దుకాణాల యజమానులు పెద్దపెద్ద షెడ్లు నిర్మించి, వరుసగా టేబుళ్లు, బెంచీలు ఏర్పాటు చేసి గంటల తరబడి కూర్చునే విధంగా "సిట్టింగ్" సదుపాయాలు కల్పిస్తున్నారు. కొన్ని చోట్ల పదుల సంఖ్యలో టేబుళ్లు, కూలర్లు ఏర్పాటు చేసి పూర్తిస్థాయి బార్ వాతావరణాన్ని సృష్టించడం గమనార్హం. ఇది పర్మిట్ రూమ్ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమైనప్పటికీ ఎక్కడా నియంత్రణ కనిపించడం లేదు. ఇక నివాస ప్రాంతాల మధ్యలోనే ఈ విధంగా మద్యం సేవనానికి అనుకూల వాతావరణం కల్పించడం స్థానికులను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోంది. రాత్రివేళల్లో మద్యం సేవించిన వ్యక్తుల అల్లర్లు, గొడవలు, అసభ్య ప్రవర్తనతో సమీప కాలనీల్లో శాంతిభద్రతలు దెబ్బతింటున్నాయి. కుటుంబాలతో నివసించే ప్రజలు భయాందోళనలో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మహిళలు, వృద్ధులు, పిల్లలు అటువైపుగా బయటకు రావడానికి కూడా భయపడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. పర్మిట్ రూమ్ పేరుతో పూర్తి స్థాయి ఆహార వ్యాపారం కొనసాగించడం మరో పెద్ద ఉల్లంఘనగా మారింది. నిబంధనల ప్రకారం కేవలం ప్యాకెడ్ స్నాక్స్ మాత్రమే అనుమతి ఉన్న చికెన్, చేపలు, బోటి, ఆమ్లెట్ వంటి మాంసాహార వంటకాలు యథేచ్ఛగా తయారు చేసి విక్రయిస్తున్నారు. దీంతో ఇవి అనధికారికంగా బార్ అండ్ రెస్టారెంట్లుగా మారిపోతున్న సంబంధిత శాఖ అధికారులు ఏమాత్రం పట్టింపు కనబడడం లేదు. ఈ వ్యవహారంలో ఎక్సైజ్, పోలీసు శాఖల నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. నిబంధనల అమలును పర్యవేక్షించాల్సిన అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం, ఫిర్యాదులు అందిన స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బహిరంగంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వెనుక "మామూల్లు" వ్యవహారం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి ఆదాయం పెంచే ఉద్దేశంతో ఇచ్చిన పర్మిట్ రూమ్ అనుమతులు ప్రస్తుతం నియంత్రణ లేని అక్రమాలకు కేంద్రాలుగా మారిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నిబంధనలు పుస్తకాలకే పరిమితమై, క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో ప్రజల విశ్వాసం దెబ్బతింటోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక తనిఖీలకు ఆదేశాలిచ్చి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పర్మిట్ రూములపై కఠిన చర్యలు తీసుకోవాలని, నివాస ప్రాంతాల్లో శాంతి భద్రతలను కాపాడాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



## కొండాపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా

**ముస్తాబాద్, ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వెంకట అనసూర్య - బాలకిషన్ దంపతులు నిర్మించుకున్న కొత్త ఇంటికి గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గారు హాజరయ్యారు. అలాగే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొండాపూర్ గ్రామ స్థాయి నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు సొంత ఇల్లు కల సాకారం అవుతుందని తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తి అరెస్ట్



**వేములవాడ, ఏప్రిల్, 12: ప్రజాజ్యోతి** :వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన బ్లాక్ మెయిల్ మరియు ఎక్స్టోర్షన్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలియజేయబడుచున్నది.తేదీ: 03042026 న, వేములవాడకు చెందిన ఒక సూపర్ మార్కెట్ యజమానికి, గోడిశేల మహేష్ (r/o చంద్రంపేట) అనే వ్యక్తి జర్నలిస్ట్ ముసుగులో పరిచయం ఏర్పరచుకొని, బాధితుడికి చెందిన సూపర్ మార్కెట్ పై అధికారుల తో తనిఖీలు జరిపిస్తానని మరియు పత్రికలో ప్రతికూల వార్తలు ప్రచురిస్తానని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసినాడు.అతను కత్తి చూపించి ప్రాణహాని బెదిరింపులకు పాల్పడుతూ బాధితుని నుండి మొత్తం రూ.42,000/ను PhonePe ద్వారా వసూలు చేసుకున్నాడు. ఈ విషయమై బాధితుని ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడినది. విచారణలో భాగంగా, ఈ రోజు ఎస్ఐ రామ్మోహన్ , మరియు కానిస్టేబుల్ గోపాల్ నిందితుడు మహేష్‌ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సంబంధిత సాక్ష్యాలు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడినిన్యాయస్థానములో హాజరు పరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించబడినాడు.సిఐ బి. వీర ప్రసాద్ మాట్లాడుతూ, నిందితుడు మహేష్ మరెవరినైనా ఇదే విధంగా బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లయితే, బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.ఇదే తరహాలో ఎవరైనా బెదిరిస్తే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించవలెనని తెలిపారు

# వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రసమయి

**ఇల్లంతకుంట ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి )రాజన్న సిరిసిల్ల జిల్లా** ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన కీర్తి రాజుసంగీత, రహీంఖాన్ పేట కు చెందిన సదువాల శేఖర్అభినయ గార్ల వివాహ వేడుకలకు మాన కొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణుతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# అంతర్జాతీయ అంతరిక్ష యాత్ర దినోత్సవం



**వేములవాడ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** ఏప్రిల్ 12వ తేదీ రోజున మనము అంతర్జాతీయ అంతరిక్ష యాత్ర దినోత్సవం జరుపుకుంటున్నాము 1961 లో రష్యన్ హ్యోమోగామి యూరిగాగరిన్ చేపట్టిన మొదటి మానవ సహిత రోదసి యాత్రను గుర్తు చేసుకుంటూ అంతరిక్ష పరిశోధనల ప్రాముఖ్యతను శాంతియుత ఉపయోగానికి సాంకేతిక ప్రగతిని ప్రోత్సహించడానికి ఏప్రిల్ 12తేదీ రోజును అంతరిక్షా దినోత్సవం అని జరుపుకొట్టున్నాం ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఈ దినోత్సవం అధికా రికంగా ప్రకటించింది మానవాళి పురోగతికి అంతరిక్ష విజ్ఞానం ఎ లా తోడ్పడుతుందో అవగాహన కల్పించడం కొరకు మరియు నూ తన ఆవిష్కరణ చేయుటకు రాబోవు తరాల వారి కి అభివృద్ధి కొ రకు ఈ రోజును అంతరిక్ష దినోత్సవంగా జరుపుకొనుచున్నాము

## ఇంటర్ ఫలితలలో ఆదర్శ కళాశాల విద్యార్థులప్రభంజనం

**ఇల్లంతకుంట ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి)** రాష్ట వ్యాప్తంగా ఈ రోజు విడుదలైన ఇంటర్మీడియట్ పలితలలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట్ ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.మొత్తం ప్రథమ సంవత్సరంలో 97 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా ఉత్తీర్ణులైన వారు 50, పాస్ పర్సంటేజ్ *51.54%* ద్వితీయ సంవత్సరంలో 101 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా ఉత్తీర్ణులైన వారు 73, పాస్ పర్సంటేజ్ *72.27%* ఉందని ప్రిన్సిపల్ గంగాధర్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో మొదటి ర్యాంక్ సాధించిన వేములవాడ జ్యోతి MPC 456/470 వేగ్గలం విష్ణుప్రియ BIPC 388/440 గుడెల్లి అలేఖ్య CEC 445/500 ద్వితీయ సంవత్సరంలో మొదటి ర్యాంకు సాధించిన దుర్మిట్ల రాకేష్ MPC 978/100 పొన్నం మోక్షిత BPC 948/1000 భూపతి శిరీష CEC 870/1000,ఈ పలితలలో ఉతీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.



## ముస్తాబాద్‌లో ఉత్సాహంగా కొనసాగుతున్న కెసిఆర్ కప్ క్రికెట్ పోటీలు

**ముస్తాబాద్, ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కెసిఆర్ కప్ - 2026 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న సమ్మక్కసారలమ్మ ప్రాంగణంలోని క్రికెట్ మైదానంలో మూడవ రోజు పోటీకి నాణెం వేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్, మాజీ ఎంపీపీ శ్రీ అక్కరాజు శ్రీనివాస్ క్రీడాకారులకు మజ్జిగ ప్యాకెట్లు, నీటి సీసాలు అందించి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉల్లి యాది మల్లేష్, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, బీఆర్ఎస్ సామాజిక మాధ్యమ యోధులు పరిదిపేట వెంకటేష్, బద్ది పడిగే నందు, వార్డు సభ్యురాలు శీలం పద్మ వెంకటేష్, గుణ శేఖర్, నామాపూర్ సర్పంచ్ మాదాసు అనిల్, ఉప సర్పంచ్ తాడేపు కొమ్మురయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్, నారాయణ, ప్రమోద్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, బాలయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ముస్తాబాద్‌లో జ్యువెలరీపై స్వర్ణకారుల ఆందోళన

**ముస్తాబాద్, ఏప్రిల్ 12:( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలంలో కార్పొరేట్ జ్యువెలరీ దుకాణంపై స్వర్ణకార సంఘ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ప్రెస్ డబ్ల్యూ జే ఐ క్లబ్‌లో మండల అధ్యక్షుడు చింత బాలయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు."న్యూ సిరి జగదాంబ జ్యువెలరీ" ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ, పాన్ బ్రోకర్ లైసెన్సులు లేకుండానే వ్యాపారం కొనసాగిస్తోందని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.మండలంలో వందలాది స్వర్ణకార కుటుంబాల ఉపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, వెంటనే సంబంధిత దుకాణంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## గంభీరావుపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై పి. అనిల్ కుమార్




**గంభీరావుపేట ఏప్రిల్ 12 (ప్రజా జ్యో-తి):**గంభీరావుపేట మండల ఎస్సై పి. అనిల్ కుమార్ ఆదివారం రోజున పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ,ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు.ప్రభుత్వ అధికారులమని చెప్పుకునే వ్యక్తులను సరైన ఐడీ కార్డులు పరిశీలించిన తరువాత మాత్రమే ఇంట్లోకి అనుమతించాలని ప్రస్తుతం ఎలాంటి జనాభా లెక్కల సర్వే జరుగడం లేదని సర్వే అని చెప్పి ఇంట్లో ఒక్కరిని చూసి దొంగతనాలు కనబడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగాఉండాలని,గ్రామాలు, పట్టణాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 / 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలనిమరియుఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి అనిల్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

### పేదవారికి ఒక్క పూటైనా కడుపు నిండా భోజనం అందిద్దాం

# వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



**వేములవాడ ,ఏప్రిల్,12:ప్రజాజ్యోతి** ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1818 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని *నేటి అన్నదాతలుగా* పెళ్ళిరోజు సందర్భంగా హన్మకొండ హసన్ పర్తి వాస్తవ్యులు ఆడెపు చంద్రమోహన్ వరలక్ష్మి దంపతులు మరియు వీరి కుమారులు హేమంత్ సుమంత్ గార్లు, పెళ్ళిరోజు సందర్భంగా రాపెల్లి శ్రీధర్ లావణ్య దంపతులు, పారువెళ్ల శంకరయ్య గారి జ్ఞాపకార్థం వీరి కుమారుడు కోడలు పారువెళ్ళ సంతోష్ కుమార్ అశ్విని దంపతులు మరియు కుటుంబ సభ్యులు, కూతురు ప్రణవి పుట్టిన రోజు సందర్భంగా నక్క వేణు ప్రణవి దంపతులు సంపునూరి ప్రసన్న జ్ఞాపకార్థం నాన్న గారైన సంపునూరి మలేశం గౌడ్ మరియు కుటుంబ సభ్యులు *శాశ్వత దాతలుగా* డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టిన రోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్య క్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మఠం శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ క్రీడామైదానం పరిశీలించిన మాజీ జెడ్ పీ టీ సి సిద్ధం వేణు



**ఇల్లంతకుంట ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ముస్కాన్పేట శివారులో నిర్వహించబోయే కె సి ఆర్ కప్ క్రికెట్ క్రీడా మైదానాన్ని బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పరిశీలించారూ ఈ సందర్భంగా సిద్ధం వేణుమాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సారధ్యంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా కేసిఆర్ కప్ టోర్నీ ని సోమవారం రోజున ఉదయం 9 గంటలకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్న ప్రారంభం చేయనున్నట్లు పేర్కొన్నారు.మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాల పరిదీ నుంచి 14 జట్లను తీసుకోవడం జరుగుతుందని, ప్రథమ బహుమతి 50000, ద్వితీయ బహుమతి 25000లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్టును జిల్లా స్థాయిలో నిర్వహించబోయే క్రికెట్ టోర్నీకి పంపనున్నట్లు పేర్కొన్నారు.క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి కేసీఆర్ కప్ టోర్నీ ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఉడుతల వెంకన్న, గొడిసెల జితేందర్, గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మి ప్రవీణ్,ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షుడు ఎండి.సాదుల్, సావనపెల్లి అనీల్,పెద్దలింగాపూర్ ఉపసర్పంచ్ ఎలవేని రమేష్,ర్యాగటి రమేష్, దయ్యాల మహేష్,సదువాల పర్శరాం, పాల్గొన్నారు

## ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

**ఇల్లంతకుంట ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆదివారం విడుదల చేసిన ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారు. మొదటి సంవత్సరంలో 52.13 శాతం,రెండో సంవత్సరంలో 63.29 శాతం ఉత్తీర్ణత నమోదైంది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం, లెక్చరర్లు, విద్యార్థులను మరియు తల్లిదండ్రులను అభినందించారు. విద్యా సంవత్సరం మొదటి నుండి అహర్నిశలు శ్రమించిన అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ ఫలితాలకు కారణమని ప్రిన్సిపల్ దేవరాజం పేర్కొన్నారు.తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు నిరాశపడకుండా తమ లోపాలను గుర్తించి మరింత శ్రద్ధతో చదవాలని, అనుత్తీర్ణులైన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షను అవకాశంగా భావించి ఆత్మవిశ్వాసంతో సన్నద్ధం కావాలని ప్రిన్సిపల్ సూచించారు. మొదటి సంవత్సరం MPC లో బి. రేణుక 380, BIPC లో ఎం. సుజిత్ 359, CEC లో ఏ. కీర్తికుమార్ 417, VOC లో బి. దీపక్ 345 మార్కులు సాధించి విభాగాల వారీగా అగ్రస్థానాల్లో నిలిచారు.

రెండో సంవత్సరం BPC లో టి. ప్రియాంక 892 మార్కులు సాధించి కళాశాలలో అత్యధిక స్కోరు నమోదు చేసింది. MPC లో ఇ. శ్రీమాన్ సాయి 836, VOC లో బి. అనుష 809, CEC లో పి. శ్వేత 745 మార్కులు పొందారు.

ఈ సందర్భంగా టాపర్లకు, ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ ప్రిన్సిపాల్ మరియు కళాశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి మార్కులు

**పెద్దపల్లి ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి;**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జై హరీష్ 990 మార్కులు, కె. అనుశ్రీ 987, బి. శ్రీహర్షిణి 980, టీ. వర్షిత్ 958, డి. అరుణ్ తేజ 872 మార్కులు సాధించారు.బైపీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో సనం మెహవీన్ 987, రణ సిఫా 966, వంశీక 951 మార్కులు సాధించారు.సీఈసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో వి. లక్ష్మీ ప్రియ 943 మార్కులు సాధించారు.అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఫలితాలలో సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను జి. వర్షిత 451, సాయి చరణ్ 444 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో కె. శ్రీ వైష్ణవి 440 మార్కులకు గాను 429 మార్కులు సాధించగా, ఎంపీసీ విభాగంలో సాదియా 410 మార్కులు




సాధించి ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులు జక్కం హరీష్ (ఎంపీసీ), సనం మెహవీన్ (బైపీసీ) మాట్లాడుతూ తమ విజయంలో ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం ముఖ్య పాత్ర పోషించాయని తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం, తల్లిదండ్రులను గాయత్రి జూనియర్ కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మరింత ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

# నిరుపేదల ఆశాకిరణం హందర్ద్ ఫౌండేషన్

**కోరుట్లలో సేవా కార్యక్రమాలకు ప్రజల ప్రశంసల వెల్లువ**



**కోరుట్ల,ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి**
మన సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపే సేవా కార్యక్రమాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. అలాంటి అరుదైన సేవా సంస్థలలో కోరుట్ల పట్టణానికి చెందిన హందర్ద్ ఫౌండేషన్ ఒకటి. ఈ ఫౌండేషన్ తమ సేవా భావంతో అనేక కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తోంది. ముఖ్యంగా పేదరికం వల్ల ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి అవసరాలను తీర్చే దిశగా నిరంతరం కృషి చేస్తోంది.

**- పెళ్లికి అండగా నిలిచిన ఫౌండేషన్ రూ.15,000 ఆర్థిక సహాయం**

తాజాగా కోరుట్ల పట్టణంలో ఆర్థిక ఇబ్బందులతో పెళ్లి జరపలేక ఇబ్బందులు పడుతున్న ఒక నిరుపేద కుటుంబానికి చెందిన యువతికి హందర్ద్ ఫౌండేషన్ తరఫున రూ.15,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయంతో ఆ కుటుంబానికి ఎంతో ఉపశమనం కలిగింది.
ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహముద్, వాసిద్, హమీద్, మీర్జా అర్షద్, నవీద్, సిరాజ్, మోసిన్ ల మిత్రబృందం పాల్గొని సహాయాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ, సమాజంలో ఎవరూ ఒంటరిగా అనిపించుకోకుండా, ప్రతి ఒక్కరికీ తోడుగా నిలవడమే మా లక్ష్యం అని తెలిపారు.

**- చిన్నారుల భవిష్యత్తుకు బాటలు విద్యా సామగ్రి పంపిణీ**

సేవా కార్యక్రమాలను కేవలం ఆర్థిక సహాయంతో మాత్రమే పరిమితం చేయకుండా, విద్యారంగంలో కూడా ఫౌండేషన్ విశేష కృషి చేస్తోంది. ఇప్పటివరకు సుమారు 70 మంది చిన్నారులకు నోటుబుక్స్, పెన్సిల్స్, ప్యాడ్స్ వంటి విద్యా సామగ్రిని పంపిణీ చేసి, వారి చదువుకుతోడ్పడింది.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో చదువుకు అవసరమైన సామగ్రి లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ఇది పెద్ద ఉపశమనం కలిగించింది. చిన్నారులలో విద్యపై ఆసక్తి పెంపొందించడంలో ఈ చర్యలు కీలకంగా మారాయి.

**- సేవలో ముందంజ యువతకు ఆదర్శం**

హందర్ద్ ఫౌండేషన్ సభ్యులు కేవలం సహాయం చేయడం మాత్రమే కాకుండా, సమాజంలో సేవా భావాన్ని పెంపొందించే దిశగా కూడా ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయిస్తూ, సమాజం పట్ల బాధ్యతను పెంచే ప్రయత్నం చేస్తున్నారు.పేద అమ్మాయిల వివాహాలకు సహాయం చేయడం, అవసరమైన వారికి అండగా నిలవడం వంటి కార్యక్రమాలు ఈ సంస్థను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి.

**- స్థానికుల నుంచి ప్రశంసల వెల్లువ**

ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు కోరుట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సేవా సంస్థలు సమాజానికి ఎంతో అవసరం. హందర్ద్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని కోరుకుంటున్నాం అని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అలాగే, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతర సంస్థలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.కోరుట్లకు చెందిన యువకులు మహముద్, వాసిద్, హమీద్, మీర్జా అర్షద్, నవీద్, రియాసత్ ల మిత్రబృందంగా ఏర్పడి, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను ప్రారంభించారు.

## నకిలీ అధికారుల పేరుతో దోపిడీలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ముస్తాబాద్, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి ):**ఇటీవల కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు గుంపుగా ఏర్పడి తాము ప్రభుత్వ అధికారులమని చెప్పుకుంటూ జనాభా లెక్కల (సెన్సస్) సర్వే నిర్వహిస్తున్నామని నమ్మబలుకుతున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని నీళ్లు కావాలని చెప్పి ఇంట్లోకి ప్రవేశించి దోపిడీకి పాల్పడుతున్నారు. ఇలాంటి ఘటన బోధన్ లో చోటుచేసుకుంది. బాధిత మహిళను కట్టేసి సుమారు 5 తులాల బంగారం, 68 తులాల వెండి ఆభరణాలను దోచుకెళ్లిన ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఎలాంటి అధికారిక జనాభా లెక్కల సర్వే జరుగడం లేదని ప్రజలు గమనించాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రభుత్వ అధికారులమని చెప్పుకునే వ్యక్తులను సరైన ఐడీ కార్డులు పరిశీలించిన తరువాత మాత్రమే ఇంట్లోకి అనుమతించాలి. గ్రామాలు, పట్టణాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 / 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి.

## కోరుట్ల ప్రజలకు పోలీసుల హెచ్చరిక

**అప్రమత్తంగా ఉండాలి ఎస్సై చిరంజీవి**



**కోరుట్ల,ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి** కోరుట్ల పట్టణ ప్రజలకు పోలీసులు కీలక హెచ్చరిక జారీ చేశారు. ఇటీవల బోధన్ పట్టణంలో జరిగిన దొంగతనం ఘటనను ఉదాహరణగా చూపుతూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ, బోధన్‌లో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగులమని చెప్పి జనాభా లెక్కల పేరుతో ఒక మహిళ ఇంట్లోకి ప్రవేశించి, ఆమె ఒంటరిగా ఉన్న విషయం గమనించి దారుణానికి పాల్పడ్డారు. ఆమెను కాళ్లు చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి ఇంట్లో ఉన్న సుమారు 5 తులాల బంగారం, 68 తులాల వెండి వస్తువులను దోచుకుని పారిపోయారు అని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు.ప్రస్తుతం ఎక్కడా జనాభా లెక్కలు నిర్వహించడం లేదు. ఈ పేరుతో ఎవరైనా ఇంటికి వస్తే వెంటనే అనుమానం పెట్టుకోవాలి. అపరిచితులను ఇంట్లోకి అనుమతించవద్దు అని ఆయన హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, 100 డయల్ నెంబర్‌కు లేదా ఎస్సై, కోరుట్ల 8712656790సీఐ, కోరుట్ల 871265682 కాల్ ,చేయాలని సూచించారు.పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



**జనరల్ స్టోర్ నీ ప్రారంభించిన**

## సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్

**తిమ్మాపూర్ ఏప్రిల్ 12 (ప్రజా-జ్యోతి)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మహాశక్తి జనరల్ స్టోర్ ఎలక్ట్రికల్ అలాగే హార్డ్వేర్ షాప్ కి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ పోన్నం సునీతఅనిల్ గౌడ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపసర్పంచ్ బూడిద కిషోర్ , వార్డు సభ్యులు, దారిపల్లి రమేష్, బొజ్జ శ్రీనివాస్, దుర్గం జంపయ్య , అధిక సంఖ్యలో మహిళలు అలాగే ప్రముకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీర్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం ఇంటర్ ఫలితాల్లో రికార్డు స్థాయి విజయం!



**బీర్ పూర్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 2026 ఫలితాల్లో బీర్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కళాశాల అధ్యాపకుల ప్రత్యేక శిక్షణ, విద్యార్థుల కఠోర శ్రమతో ఈ ఏడాది కళాశాల 88.95% ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించింది.ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విద్యార్థులు అత్యధిక మార్కులతో సత్తా చాటారు.వి. సమత బైపీసీ జీవశాస్త్రం 968 మార్కులతో కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది.సిహెచ్. రాగిణి ఎంపీసీ గణితం 954 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.కె. స్ఫూర్తి సీఈసీ వాణిజ్యశాస్త్రం 916 మార్కులు సాధించి టాపర్ల జాబితాలో నిలిచింది.కె. మహేష్ 647 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.మొదటి సంవత్సరం విద్యార్థులు కూడా పోటాపోటీగా మార్కులు సాధించి భవిష్యత్తుపై ఆశలు రేకెత్తించారు.బి. రామ్ చరణ్ ఎంపీసీ 432, బి. ప్రసాద్ సీఈసీ 403 కె. రమ్య బైపీసీ 389, సిహెచ్. జశ్వంత్ 328 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం 89 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 83 మంది ఉత్తీర్ణులయ్యారు 93.26, ప్రథమ సంవత్సరం 83 మంది విద్యార్థులు హాజరుకాగా, 70 మంది ఉత్తీర్ణులయ్యారు 84.34

***ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం హర్షం***

కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన అందుతుందనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని వారు పేర్కొన్నారు.ప్రస్తుత విజయాల ఉత్సాహంతో 202627 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**శంకరపట్నం బిజెపి మండల శాఖలో**

## నూతన నియామకం

**శంకరపట్నం :ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండల బిజెపి అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో మండలంలో నూతన బాధ్యతల కేటాయింపు జరిగింది. మండల కార్యవర్గానికిమరియకార్యకర్తలందరికీ అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ నియామకం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేజీబీవీ సారంగాపూర్ జూనియర్ కళాశాల విజయకేతనం.. ఇంటర్ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత!

**బీర్ పూర్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సారంగాపూర్ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రికార్డు సృష్టించారు. 2025 2026 విద్యా సంవత్సరంలో కళాశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, గత బ్యాచ్ 20232025 కూడా అదే స్థాయిలో ఫలితాలు సాధించి తమ విజయ పరంపరను కొనసాగించడం విశేషం.




ద్వితీయ సంవత్సరం ఎంపి హెచ్ డబ్ల్యు లో గోదూరు గ్రామానికి చెందిన సాయిలుఉమల కుమార్తె సాత్విక 958/1000 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచింది. భీమ నవ్య 951 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరంలో సిరసు రక్షణ 485/500 మార్కులతో ప్రథమ స్థానం, దండుగుల సురక్ష 472 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో నర్సింహుల పల్లె గ్రామానికి చెందిన పరమేశ్వర్‌విజయల కుమార్తె ఆసం మహాలక్ష్మి 832/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. గురునాథం మానస 800 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది.ప్రథమ సంవత్సరంలో గుమ్ముల శృతి 407/500 మార్కులతో మొదటి ర్యాంక్, అన్నవేణి ధరణి 388 మార్కులతో రెండో ర్యాంక్ కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రత్యేక అధికారి మరియు బోధనా సిబ్బంది మాట్లాడుతూ.. విద్యార్థినుల కష్టం, ఉపాధ్యాయుల కృషి వల్లే ఫలితాలు సాధ్యమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు అభినందించారు.

## అంబేద్కర్ అనే మహానాయకుడు న్యాయశాఖ మంత్రిగా చేసిన కృషి మరువలేనిది

**గొల్లపెల్లి ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి** :జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో గౌరవ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామ స్మరణ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నాం అని అన్నారు ముఖ్య అతిధిగా విజయదుర్గ సేవా సమితి సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం న్యాయవాది చిన్నాడి విశాల్ ఆదిత్య రావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి గౌరవ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా కూడా బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరేలా ఆయన చేసిన కృషి వెలకట్టలేని లేదని కొనియాడారు చిన్నాడి రాజనర్సింహారావు సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి శాతల లక్ష్మణ్ న్యాయవాది చిన్నాడి ఆదిత్య రావు పొన్నగంటి రాజరత్నం ప్రేమ్ వార్డు సభ్యులు క్యాష్ సతీష్ ఆవుల రాజశేఖర్ శ్రీ కోటి నీలకంఠం సజ్జనపు రవి ఎనగందుల సాయి మద్దూరి నవీన్ సంఘం భరత్ ప్రణయ్ నరేష్ అంకం అరుణ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్యమే మోడీ ప్రభుత్వ లక్ష్యం



**ఇల్లందకుంట ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):-** దేశ ప్రజల ఆరోగ్యాన్నికాపాడడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి ముందస్తుగా పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమని పేర్కొన్నారు.వేసవికాలంలో ధరల భారంతో ఇబ్బందులు పడే ప్రజలకు మూడు నెలల బియ్యం ఒకేసారి అందించడం ద్వారా గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవడం మోడీ గారి దూరదృష్టికి నిదర్శనమని.కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తూ ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని పవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

## ప్రమాద బాధితులకు అండగా నిలిచిన 14వ వార్డు కౌన్సిలర్ తూం మధు



**వేములవాడ,ఏప్రిల్,12:ప్రజాజ్యోతి** ఏప్రిల్ 11, 2026 సాయంత్రం రెండవ బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వావిలాల నవీన్, ఆయన భార్య, నాలుగేళ్ల కుమారుడు నెహన్య గాయపడ్డారు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో చోటుచేసుకుంది.ఈ ఘటనలో వావిలాల నవీన్‌కు తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చిన్నారి నెహన్యకు తలకు తీవ్రమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.ఈ విషయం తెలుసుకున్న 14వ వార్డు కౌన్సిలర్ తూం మధు వెంటనే స్పందించి ఆసుపత్రికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కష్టసమయంలో కుటుంబానికి అండగా నిలుస్తూ తనవంతుగా రూ.10,000 ఆర్థిక సహాయం అందించి, ధైర్యం చెప్పారు.ప్రజల సమస్యల్లో ముందుండే నాయకత్వాన్ని చాటుతూ, బాధితులకు భరోసా కల్పించిన తూం మధు చర్యలను స్థానికులు అభినందిస్తున్నారు. ప్రజలకు అండగా నిలిచే ప్రజాప్రతినిధిగా ఆయన సేవలను కొనియాడుతున్నారు.

# పల్లె ఇంట...చదువుల పంట

**ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ విద్యార్థులు**

**కొడిమ్యాల, ఏప్రిల్ 12,(ప్రజాజ్యోతి):**సాధారణ కుటుంబాల నుంచి వచ్చినా అసాధారణ ఫలితాలు సాధించారు. కొడిమ్యాల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో మెరిశారు.ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కొడిమ్యాల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో 133 మంది హాజరుకాగా 80 మంది, ద్వితీయ సంవత్సరంలో 94 మందిలో 91 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 95 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని తాళ్లపల్లి పూజిత 470కు 465 మార్కులు సాధించగా, సీఈసీ గ్రూపులో బుల్లి ఇందు 500కు 424 మార్కులు, బైపీసీ గ్రూపులో 440కు 380 మార్కులు, హెచ్‌ఈసీ గ్రూపులో 500కు 397 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విద్యార్థిని కె. నిఖిత 1000కు 955 మార్కులు, సీఈసీ గ్రూపులో కొలకాని మధుమిత 951 మార్కులు, ఎంపీసీ గ్రూపులో సాయి భరత్ రెడ్డి 931 మార్కులు, హెచ్‌ఈసీ గ్రూపులో 634 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు.అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ గోపాల్ అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులపై "ప్రజాజ్యోతి" ప్రత్యేక కథనం

### కలెక్టర్ ను అవుతా...



మండలం దమ్మయ్యపేట గ్రామానికి చెందిన కొలకాని మధుమిత ఇంటర్‌లో 1000కు 951 మార్కులు సాధించింది. తల్లిదండ్రులు కూలీ పనిచేస్తూ కుమార్తెను చదివిస్తున్నారు. ఆమె భవిష్యత్తులో ఐఏఎస్ సాధించడం లక్ష్యమని పేర్కొంది.


**- కొలకాని మధుమిత**

### సాఫ్ట్ వేర్ ను అవుతా..



రామడుగు మండలం వేదిర గ్రామానికి చెందిన సాయి భరత్ రెడ్డి ఇంటర్‌లో 1000కు 931 మార్కులు సాధించాడు. తల్లిదండ్రులు మమత రాము వ్యవసాయం చేస్తూ కుమారున్ని చదివిస్తున్నారు. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడడం లక్ష్యమని తెలిపారు. **సాయి భరత్ రెడ్డి**

### డాక్టర్ ను అవుతా...



కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని కైతా నిఖిత ఇంటర్‌లో 1000కు 955 మార్కులు సాధించింది.తల్లిదండ్రులు విజయ స్వామి అటెండర్‌గా చేస్తూ జీవనం సాగిస్తున్నారు. భవిష్యత్తులో మెడిసిన్ చేసి డాక్టర్ కావడం లక్ష్యమని పేర్కొంది. **-కైత నికిత**

## పేదరికాన్ని జయించి ప్రతిభ చాటిన లక్ష్మీ ప్రసన్న





**ఇల్లందకుంట, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన రేణికుంట్ల లక్ష్మీ ప్రసన్న ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబర్చింది. పెద్దపెల్లి జిల్లా మైనారిటీ గురుకుల కళాశాలలో చదువుతున్న లక్ష్మీ ప్రసన్న, ఎంఈసీ గ్రూపులో 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించి తన ప్రతిభను చాటింది.రేణికుంట్ల రాంబాబు - రజితల నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మీ ప్రసన్న, తన విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచే కొనసాగించింది. మొదటి తరగతి నుంచి నాలుగో తరగతి వరకు సిరిసేడు ప్రభుత్వ పాఠశాలలో, ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు హుజూరాబాద్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో చదివింది. అనంతరం ఇంటర్ విద్యను పెద్దపెల్లి మైనారిటీ గురుకుల కళాశాలలో అభ్యసించింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకున్నప్పటికీ, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అద్భుతమైన మార్కులు సాధించడం ద్వారా లక్ష్మీ ప్రసన్న పేదరికాన్ని జయించి తన ప్రతిభను నిరూపించింది.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణలు అర్థం లేనివి


**(గొల్లపెల్లి ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి)** గొల్లపెల్లి మండల్ కేంద్రం లోని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణలు అర్థం లేనివని, ధర్మపురి పట్టణానికి తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రజలకు తాగునీటిని అందించలేని అసమర్థ నేతగా కొప్పుల ఈశ్వర్ పేరు తెచ్చుకున్నారని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇటీవల అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తుఫీడ్ ద్వారా రూ. 15 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపట్టిన అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో ధర్మపురిలో మంచినీటి ట్యాంక్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రజల నీటి అవసరాలు తీర్చడానికి రూ. 2 కోట్లతో బోర్ వెల్స్ తవ్వించడం జరిగిందని అన్నారుధర్మపురి ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా పనిచేయడంలో కొప్పుల ఈశ్వర్ విఫలం కావడంతోనే మార్పు కోరిన ధర్మపురి నియోజకవర్గ ప్రజలు 2023లో జరిగిన ఎన్నికల్లో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని గెలిపించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వృధా చేయకుండా నిత్యం ప్రజల మధ్యలో ఉంటు నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి లక్ష్మణ్ కుమార్ గారు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారుమంత్రి అడ్లూరి పనితీరుకు నిదర్శనం ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలు 70% స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి పట్టణంలో 15 స్థానాలకు 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్తుందని గుర్తు చేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు చేస్తున్న అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ ధర్మపురిలో ఉనికి కోల్పోతుందని మంత్రి అడ్లూరిపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు ధర్మపురి నియోజకవర్గంలో కొప్పుల ఈశ్వర్ 10 ఏళ్ల పరిపాలన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రెండేళ్ల పరిపాలనపై చర్చకు సిద్ధమని అన్నారు నాగారం సర్పంచ్ లక్ష్మణ్ రాజేష్ పట్టణ అధ్యక్షులు చీపురిశెట్టి రాజేష్ వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి సుముఖ్ పాల్గొన్నారు

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**కోరుట్ల ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి:**ఈ రోజు విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.మొదటి సంవత్సరం గణితంభౌతిక శాస్త్రంరసాయన శాస్త్రం విభాగంలో దివ్వసి ప్రకాష్ 470లో 466 మార్కులు సాధించగా, జీవశాస్త్రంభౌతిక శాస్త్రంరసాయన శాస్త్రం విభాగంలో ఆకుల శివప్రసన్న 440లో 400 మార్కులు సాధించారు. వాణిజ్యఆర్థిక శాస్త్రంపౌర శాస్త్రం విభాగంలో సతర్ల ఐశ్వర్య 500లో 440 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం గణితంభౌతిక శాస్త్రంరసాయన శాస్త్రం విభాగంలో అడ్లగట్ట శ్రీజ 1000లో 969 మార్కులు సాధించగా, జీవశాస్త్రంభౌతిక శాస్త్రంరసాయన శాస్త్రం విభాగంలో ఆఫినా కౌసర 1000లో 970 మార్కులు సాధించారు. వాణిజ్యఆర్థిక శాస్త్రంపౌర శాస్త్రం విభాగంలో కొక్కెర రుతివిక 1000లో 936 మార్కులు సాధించారు.విజయాన్ని సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రతినిధి శేఖర్ రెడ్డి ః ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత అభినందించారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు



**ఇల్లందకుంట ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి-):**నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని వల్భాపూర్, మోత్కులగూడెం, కొత్తపల్లి, కనగర్తి, లక్ష్మీపూర్, గోపాల్పూర్ గ్రామాల్లో గృహ ప్రవేశాలు నిర్వహించగా, లబ్ధిదారులు మంగళహారతులతో ప్రణవ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు భావోద్వేగానికి లోనయ్యారు. "సొంతింటి కల నెరవేరుతుందా లేదా అనుకున్నాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దశలోనే మాకు ఇళ్లు మంజూరు చేసి మా జీవితాల్లో వెలుగులు నింపింది" అంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీకి, వొడితల ప్రణవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ఏప్రిల్ చివరి వారంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుడతామని, దీని ద్వారా మరింత మంది లబ్ధిదారులు సొంతింటి కలను నెరవేర్చుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గంభీరావుపేట మండల కేంద్రంలో
# ఇందిరమ్మ గ్రుహ ప్రవేశం

**గంభీరావుపేట ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ తనకు ఇల్లు మంజూరు చేసి గూడు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటానని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ నెంబర్ లక్కం నాంపల్లి జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్యాల రాజ్ వీర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, బంగ్లా రాజు గౌడ్ గొల్ల నిశాంత్ దోసలరామచంద్రం బంటు ప్రసాద్ మాజీ సర్పంచ్ అక్క పెల్లిబాలయ్య పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన టేకుర్తి మోడల్ కాలేజీ విద్యార్థులు




**ఇల్లందకుంట, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):-** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఇల్లందకుంట మండలం టేకుర్తి మోడల్ కాలేజీ విద్యార్థులు ప్రతిభను చాటారు. కాలేజీ ప్రిన్సిపల్ డి. అయిలయ్య తెలిపిన వివరాల ప్రకారం, విద్యార్థులు వివిధ గ్రూపుల్లో మెరుగైన మార్కులు సాధించి కాలేజీకి మంచి పేరు తీసుకొచ్చారు.ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్‌కు చెందిన బి. మౌనిక 946 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, కె. విగ్నేష్ 903 మార్కులు, బి. హరిణిత 840 మార్కులు సాధించారు. బైపీసీ గ్రూప్‌లో వై. సూర్య తేజ 944 మార్కులతో మెరుగైన ఫలితాన్ని సాధించగా, ఆర్. నిత్యానందిని 651 మార్కులు పొందింది. సీఈసీ గ్రూప్‌లో సిహెచ్. శ్రావణి 527 మార్కులు సాధించింది.ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్‌కు చెందిన బి. సిరినిత 445 మార్కులు, కె. అక్షిత 405 మార్కులు సాధించారు. బైపీసీ గ్రూప్‌లో పి. నక్షత్ర 412 మార్కులు, కె. పూజ 402 మార్కులు సాధించగా, సీఈసీ గ్రూప్‌లో ఎమ్. సుసాన్ 280 మార్కులు పొందింది.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శ్రీకారం



**వీణవంక, ఏప్రిల్ 12 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్బపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని నూతనంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, అంబేద్కర్ విగ్రహ కార్యనిర్వాహణ కమిటీ నిర్ణయించారు.అంబేద్కర్ విగ్రహ కార్యనిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమాజసేవకుడు, ప్రముఖ వ్యాపారవేత్త పాడి ఉదయ్ నందన్ రెడ్డి (ఫౌండర్ & సీఈఓ యూప్ టీవీ & టూరిటో ) రూ.20,000 విరాళంగా అందజేసి మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం తమ అందరి కల అని తెలిపారు. ఆయన స్మారకార్థం విగ్రహం నిర్మించడం అంటే ఆయన ఆశయాలకు నివాళి అర్పించడం. ఈ పవిత్ర కార్యక్రమంలో నా వంతు సహాయం చేయడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.విగ్రహ నిర్మాణం వార్త తెలిసిన వెంటనే గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) నాటికి విగ్రహ నిర్మాణం పూర్తి చేయాలని కమిటీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ప్రతి సంవత్సరం జరుపుకునే అంబేద్కర్ జయంతి సందర్భంగా వల్బపూర్ గ్రామంలో ఈ విగ్రహ నిర్మాణం చారిత్రాత్మకంగా నిలిచిపోనుందని, సమానత్వం, సోదరభావం కోసం జీవితాంతం పోరాడిన మహనీయునికి ఇది శాశ్వత నివాళిగా నిలుస్తుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ అంబేద్కర్ విగ్రహ కార్యనిర్వాహణ కమిటీ అధ్యక్షుడు కుమార్, పల్లె వేణి, సభ్యులు జీడి రాజు, బిక్షపతి, లక్ష్మక్కపల్లి మాజీ ఉపసర్పంచ్ మేకల సమ్మిరెడ్డి, వీణవంక గ్రామ 3వ వార్డు సభ్యుడు పస్తం కుమార్, మంతెన శ్రీధర్, అమృత ప్రభాకర్, సముద్రాల బిక్షపతి, సిరిగిరి శేఖర్, దాసారపు అశోక్, తాళ్లపల్లి కుమారస్వామి, దాసారపు వంశీకృష్ణ, చాంద్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి ప్రణవ్ బాబు హాజరు



**వీణవంక, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)** వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో ఇందిరమ్మ నూతన ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.లబ్ధిదారులు పేరుమండ్ల నిహారిక-రాజు, పేరుమండ్ల రమ-రాజయ్యలు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సొంతింటి కల నెరవేరిన ఆనందంలో లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రణవ్ బాబు లబ్ధిదారులకు బట్టలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వల్భాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి కుమార్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విలేఖరి శేఖర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుంది

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** సీనియర్ పాత్రికేయులు సంబోజి శేఖర్ మృతి చెందడం చాలా బాధాకరం, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఆదివారం శేఖర్ సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే శేఖర్ కుటుంబాన్ని దగ్గరికి తీసుకొని కాంగ్రెస్ పార్టీ మీ వెన్నంటే ఉంటుందంటూ భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున తమ ప్రజాప్రతినిధులు, నాయకులంతా కలిసి వారిని ఆదుకోవడానికి ఆర్థికంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా చేయూతనందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శేఖర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, , వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస _గంగయ్య, కౌన్సిలర్లు కొట్టె అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష_శ్యాంసుందర్, ఓలు గోత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి,పిట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్సై



**చొప్పదండి, ఏప్రిల్ 12 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం రేవెల్లి గ్రామంలో డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను ఎస్ఐ నరేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా భావిస్తూ గెలుపు దిశగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు తమ గ్రామంలో సీసీ కెమెరాలఏర్పాటుకు నిర్ణయించారు. సర్పంచ్ అజయ్ కుమార్ గౌడ్,రమణ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,రాజిరెడ్డి గంగారెడ్డి,ఇరుగురాల అంజయ్య,నల్లాల లింగయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలతో యువతి ఆత్మహత్య



**జమ్మికుంట, ఏప్రిల్12 ( ప్రజాజ్యోతి ):** ఆరోగ్యం సరిగా కుదుటపడక మానసికంగా బాధపడుతున్న యువతి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన జమ్మికుంటలో చోటు చేసుకుంది. పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కృష్ణ కాలనికి చెందిన చిట్యాల ప్రణతి (24) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.. దీర్ఘకాలంగా ఆరోగ్య సమస్యలు వేధించడంతో మానసికంగా తట్టుకోలేక ఈ దారుణానికి ఒడిగట్టినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో షాహీన్ జూనియర్ కాలేజ్ ఘన విజయం

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 12( ప్రజాజ్యోతి )** కరీంనగర్‌లోని షాహీన్ జూనియర్ కాలేజ్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చింది. విద్యా ప్రావిణ్యంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతూ అద్భుత ఫలితాలు సాధించిందని కాలేజ్ చైర్మన్ సయ్యద్ ఐజాజ్ అహ్మద్ తెలిపారు.MPC విభాగంలో కాలేజ్ టాపర్ సనా మహీన్ 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి ప్రతిభ చాటగా, BiPC విభాగంలో ఇక్రా ఫాతిమా 991 మార్కులు సాధించింది. ఇతర ప్రతిభావంతులైన విద్యార్థుల్లో జోయా ఫలక్ (988), షారియా అఫ్రీన్ (986), హనియా ఫర్హీన్ (985), అదీబా మహీన్ (985), జారా నిసార్ (984), సనాదియా (982) మార్కులు సాధించి



కాలేజీకి గౌరవం తీసుకువచ్చారు. ప్రథమ సంవత్సరంలో సయ్యద్ అరీబ్ 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి కాలేజ్ టాపర్‌గా నిలిచాడు. షేక్ అనాస్ (465), సయ్యద్ జైద్ (462), ఉమయ్యా తహ్మీద్ (461), ఖదీజా జర్రైన్ (437/440), సుమయ్యా తహ్రీన్ (436), సనూఫా ఫాతిమా (436), బరీరా అఫ్రీన్ (436), సుహానా అరీజ్ (481/500) ప్రతిభ కనబర్చారు. అదనంగా, 100 మందికి పైగా విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జూలజీ విషయాల్లో పూర్తి మార్కులు సాధించగా, సుమారు 34 శాతం మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించడం విశేషం.ఈ సందర్భంగా చైర్మన్ సయ్యద్ ఐజాజ్ అహ్మద్ మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన వాతావరణం, స్పష్టమైన విద్యా ప్రణాళిక, వారంవారీ పరీక్షలు, నిరంతర పర్యవేక్షణ, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. దేశం నలుమూలల నుంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను సమీకరించి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కరీంనగర్ ప్రజలందరికీ మద్దతు, విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత గొప్ప విజయాలు సాధించడానికి సంస్థ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.




## ఇంటర్ ఫలితాలలో కోట రేసోనన్స్ జూనియర్ కళాశాల విజయ దుందుభి

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి )** ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కరీంనగర్ నగరంలో గల కోట ఇన్స్టిట్యూట్ వారి రెజోనెన్స్ జూనియర్ కళాశాల అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో చరిత్ర సృష్టించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం MPC విభాగంలో 470కి గాను గాలి సౌమ్యశ్రీ 469 మార్కులు సాధించి రాష్ట్ర ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. అదే విభాగంలో S. సాత్విక్, వేముల అఖిల, K. శ్రీ సహస్ర రెడ్డిలు 468 మార్కులు సాధించి అగ్రశ్రేణిలో నిలిచారు. అదేవిధంగా 11 మంది విద్యార్థులు 467 మార్కులు, 17 మంది 466 మార్కులు సాధించగా, 465 పైన 42 మంది, 460 పైన 110 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.జూనియర్ BIPC విభాగంలో 438 మార్కులతో పి శరణ్య రాష్ట్ర ప్రథమ స్థానం సాధించడం విశేషం. ఎం. సిద్ధి 437 మార్కులు సాధించారు. ఈ విభాగంలో 430 పైన 18 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం MPC విభాగంలో కే. సహనసిరి 995 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. 980 పైన 46 మంది విద్యార్థులు మార్కులు సాధించడం విశేషం. BIPC విభాగంలో జి. రోషిని 993, ఎం. శ్రీష 992 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. 90 శాతం పైగా ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రభంజనం సృష్టించింది. అదేవిధంగా సబ్జెక్టుల వారీగా 100% మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. ఇంగ్లీష్‌లో 3 మంది, మ్యాథ్స్Aలో 100 మంది, మ్యాథ్స్Bలో 156 మంది, ఫిజిక్స్‌లో 425 మంది, కెమిస్ట్రీలో 355 మంది, బాటనీలో 41 మంది, జువాలజీలో 40 మంది విద్యార్థులు పూర్తి మార్కులు సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం తెలంగాణతో పాటు కరీంనగర్ జిల్లాకు గర్వకారణమని అన్నారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం కలిసొచ్చినప్పుడు ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు.సంస్థ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

**చొప్పదండి ,ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో చొప్పదండి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ సెకండియర్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. మొదటి సంవత్సరం విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులు అయినట్లు తెలిపారు. సెకండ్ ఇయర్ లో 1000 మార్కుల గాను గర్వకుర్తి సాయి శ్రీజ 935 మార్కులు, దూస గణేష్ 940 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరము ఎంపీసీలో దండే హర్షవర్ధన్ కు 436 మార్కులు, దూస శివమణికి 420 మార్కులు కొత్త ఆదిత్య కు 416 మార్కులు, బైరి ఓం ప్రకాష్‌కు 395 మార్కులు ,గుంట హారిక కు 393 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాబోధన జరుగుతున్నదని తెలిపారు. మండల కేంద్రంలోని పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అడ్మిషన్ లు తీసుకోవాలని కోరారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులను అభినందించారు. కాగా చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో కూడా విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో శ్రీహర్ష 453, కావ్య 443, బీపీసీ ఫస్ట్ ఇయర్ లో సాహితి 419, సాయి నందిని 419, సీఈసీ ఫస్టియర్ లో కృప రాణి 422, అమూల్య 404 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండ్ ఇయర్ లో అనూష 965, నేహిత 965, అశ్విత 955 మార్కులు, బిపిసి సెకండియర్ లో అమూల్య 951, వైశాలి 948, శ్రీజ 946, సీఈసీ సెకండియర్ లో పల్లవి 858 మార్కులు సాధించారు.



## నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం

**కోరుట్ల ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి:**కోరుట్ల పట్టణంలో నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్పర్సన్ మరియు వైస్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం నిర్వహించారు. సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. నాయకులు మాట్లాడుతూ, కులమత భేదాలు లేకుండా తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తామని హామీ ఇచ్చారు. తమను సన్మానించిన నూర్ భాషా సంఘానికి ధన్యవాదాలు తెలిపారు.మున్సిపల్ చైర్పర్సన్ వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్లు సోగ్రాబీ, రహీం, మోసిన్, వసీం, సుల్తానా రిజ్వాన్‌తో పాటు సంఘ అధ్యక్షుడు రాజ్ మహమ్మద్, ఉపాధ్యక్షుడు మౌలానా, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఉస్మాన్, క్యాషియర్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేములవాడ,ఏప్రిల్,12:ప్రజాజ్యోతి** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవం లో వేములవాడ ఎ మ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం వారికి నూతన వస్త్రాలు అంద జేశారు..ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వ ప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొం తింటి సంతోషాన్ని పొందుతున్నా యని వారు మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షులు వకుళభరణం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్ బొద్దు రాములు కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు




## ధర్మారం ఆదర్శ కళాశాల ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం

**ధర్మారం,ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మారం మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాల విద్యార్థులు ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచారు.ముఖ్యంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని జి.సింధూజ 1000కి 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం పొందడం కళాశాలకు గర్వకారణమైందని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జి.సింధూజ 991 మార్కులు,జి.అఖిల 966 మార్కులు సాధించారు.బైపీసీ విభాగంలో ఎల్.హర్షిత 881 మార్కులు,వి.శ్రీ వర్షిణి 855 మార్కులు సాధించగా ,సీఈసీ విభాగంలో బి.రమ్య 902 మార్కులు,బి. వైష్ణవి 888 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో జి.అక్షిత 470లో 426 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో వి.శృతి 440లో 427 మార్కులు,కె. నమ్రత 408 మార్కులు సాధించారు.సీఈసీ విభాగంలో ఏ.వివేక్ 500లో 446 మార్కులు, జి.శరణ్య 439 మార్కులు సాధించారు.మొత్తంగా కళాశాల 75 శాతం ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర స్థాయి విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయదుంధుభి



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 12( ప్రజాజ్యోతి )** ఆదివారం ప్రకటించిన ఇంటర్2026 ప్రథమ మరియు ద్వితీయ ఫలితాలలో మా కరీంనగర్ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారు. ఆదివారం ప్రకటించిన ఫలితాలలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బొకెలతో సత్కరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను రాబట్టారు. అంకిత భావంతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. రెండవ సంవత్సర ఫలితాలలో యం.పి.సి నందు 995 (బి. శశికుమార్, కె. మైత్రి, యు. చారు హాసిని) 994(యం. సాత్విక, శ్రీ. శ్రీనిత్య, డి. ప్రవల్లిక) 990 కి పైగా (20 విద్యార్థులకు) బై.పి.సి నందు 994(బి.లహరి, ఓ. శినివాసన్) 994(సి.హెచ్. కార్తిక్) 980కి పైగా (18విద్యార్థులకు), యం.ఇ.సి నందు 974 పి పల్లవి రాజయ్య. సి.ఇ.సి నందు 984 అంజలి కిలేరి మార్కులు సాధించారు.. మొదటి సంవత్సర ఫలితాలలో యం.పి.సి. నందు బి. ప్రశాంత్ గౌడ్ 468, 467 (జి. అక్షర, ఇ. అక్షయ, కె. గిఫ్టి, యం. కళ్యాణి), 466(10 విద్యార్థులకు), 461 కు పైగా (44 విద్యార్థులకు) బి.పి.సి నందు 438 (డి. మేఘన, ఎ. సిద్దార్) 437(డి. మనోజ్ఞ), 431 పైగా (8 విద్యార్థులకు) యం.ఈ.సి నందు పి. లిఖిత గుప్త 494, సి.ఈ.సి నందు సి.హెచ్. శివాత్మిక రెడ్డి 490 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత రమేష్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య గ్రూఫ్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేర్ ఆఫ్ గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తున్నామని తెలిపారు. పటిష్టమైన ప్రణాళికలతో పాటు నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అత్యుత్తమ బోధన విద్యార్థులు పట్టుదల, అహర్నిషల కృషి ఫలితంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు మరియు అత్యుత్తమ ఫలితాలతో విజయం సాధించారని తెలిపారు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్, ఐఐటి జెఈఈ తదితర పోటి పరీక్షలలో విద్యార్థులు ర్యాంకులు సాధించి శ్రీ చైతన్య ఆణిముత్యాలుగా నిలుస్తున్నారని తెలిపారు. అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు, ఈ ఘన విజయంలో పాలు పంచుకున్న తమ అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి , డీన్ జగన్ మోహన్ రెడ్డి జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, రాధాక్రిష్ణ, మోహన్ రావు, ఎజియం శ్రీనివాస్ అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

**తిమ్మాపూర్ ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి ):**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి లో ఇటీవల కాలంలో అనారోగ్యం తో మరణించిన సుధగోని శ్రీనివాస్ కుటుంబానికి చిన్ననాటి మిత్రులు 2001 పదవతరగతి వరకు చదివిన తోటి స్నేహితులు అందరూ కలిసి ఆదివారం ఇరవై వేయిలా రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం జగదీష్,సుధగోని శ్రవణ్ కుమార్, అలువల కిరణ్,మల్లేష్ యాదవ్, బొజ్జ కుమార్,బూడిద శ్రీనివాస్,కందుకూరి నరేందర్,వేముల సంపత్, రావుల వెంకటేష్,బుడిగే శ్రీను, సుధాగోని శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థుల ప్రతిభ





**ఇల్లందకుంట, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో శ్రీరాములపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు.ఎంఫీహెచ్‌డబ్ల్యూ (MPHW) ప్రథమ సంవత్సరంలో అస్మిత 500 మార్కులకు 482 మార్కులు సాధించి కరీంనగర్ జిల్లా టాపర్‌గా నిలిచిందని వెల్లడించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో మంజుల 1000 మార్కులకు 901 మార్కులు సాధించి ప్రతిభ చాటిందని పేర్కొన్నారు.కళాశాల విద్యార్థులు మొత్తం మీద అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అన్ని వసతులతో కూడిన నూతన భవనంలో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని చెప్పారు.మండలంలోని విద్యార్థులు 6వ, 7వ తరగతుల ఖాళీలకు దరఖాస్తు చేసుకోవాలని, పదవ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థులు పరీక్ష ఫలితాల అనంతరం ఇంటర్ విద్య కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.

## పెట్టుబడుల పేరుతో యూనిక్ మర్చంటైల్ లిమిటెడ్‌కోట్ల వసూళ్లు





**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12( ప్రజాజ్యోతి ):**పెట్టుబడులు పెట్టండి లాభాలు పొందండి అంటూ ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసిన యూనిక్ మర్కంటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ బోర్డు తిప్పేయడంతో బాధితులు రోడ్డెక్కారు. కంపెనీ నుంచి స్పందన లేకపోవడంతో తమ పెట్టుబడులు తిరిగి రాక తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించిన ఈ సంస్థ 1996లో గుజరాత్‌కు చెందిన వ్యక్తి ద్వారా స్థాపించబడింది. తెలంగాణ వ్యాప్తంగా ఏజెంట్లను నియమించి భారీ కమీషన్లు ఇచ్చి లక్షలాది మంది నుంచి పెట్టుబడులు సేకరించింది. కంపెనీ టర్నోవర్ సుమారు రూ.5,000 కోట్లకు చేరుకున్నట్లు సమాచారం.ఈ మేరకు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ కన్వీనర్ అంబటి జోజిరెడ్డి ని ఆశ్రయించారు. కరోనా సమయంలో లావాదేవీలు ఆగిపోవడంతో కంపెనీ కార్యకలాపాలు మందగించాయి. ఆ తరువాత పూర్తిగా స్పందించకుండా మానేయడంతో పెట్టుబడిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలసీల మెచ్యూరిటీ పూర్తయినా డబ్బులు అందక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో ఆదివారం కరీంనగర్ లోని టి ఎన్ జి ఓ ఫంక్షన్ హాల్ లో అంబటి జోజి రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.వందలాది బాధితులు సమావేశమయ్యారు.కంపెనీ మాటలు నమ్మి మోసపోయామని, తమకు రావలసిన డబ్బులు వెంటనే చెల్లించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో 'లైఫ్ కేర్' రిసార్ట్ ప్యాకేజీల పేరుతో కూడా సేవలు అందించి సంస్థ భారీ ఆస్తులు కూడబెట్టిందని, ఆ ఆస్తులను విక్రయించి తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరుతున్నారు.చొప్పదండి కి చెందిన బాధితురాలు రేణుక మాట్లాడుతూ, తన ఇల్లు అమ్మి, మామ రిటైర్మెంట్ డబ్బులు కలిపి మొత్తం రూ.84 లక్షలు ఏజెంట్ ద్వారా పెట్టుబడి పెట్టామని, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రాలేదని వాపోయారు. కనీసం పెట్టిన పెట్టుబడైనా తిరిగి ఇవ్వాలని వేడుకున్నారు ఈ సందర్భంగా అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 3 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు.కంపెనీ త్వరగా స్పందించి బాధితులకు న్యాయం చేయకపోతే కరీంనగర్ పోలీస్ కమీషనర్ కు పిర్యాదు చేస్తామని,త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులతో రాష్ట్ర ముఖ్య మంత్రి ని కలిసి వినతి పత్రం అందజేస్తామని హెచ్చరించారు.బాధితుల తరఫున న్యాయపోరాటం చేస్తామని న్యాయవాది రాజిరెడ్డి తెలిపారు.ఉమ్మడి జిల్లా ల నుండి బాధితులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కాకతీయ కళాశాల విద్యార్థులు













**జమ్మికుంట, ఏప్రిల్12 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో జమ్మికుంటలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కాకతీయ విద్యాసంస్థల అధినేత చైర్మన్ అవిర్నేని సుధాకర్ రావు తెలిపారు. అన్ని గ్రూపుల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాలకు మరోసారి కీర్తి తీసుకొచ్చారని తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో భావన 1000 మార్కులకు 970 సాధించగా, బైపీసీ ద్వితీయ సంవత్సరంలో ప్రాచి 979 మార్కులు సీఈసీ ద్వితీయ సంవత్సరంలోహర్ష 956 మార్కులు,ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్‌కు చెందిన మహెక్ 470కు 447 మార్కులు, బైపీసీ గ్రూప్‌లో షాహిస్టా 440కు 436 మార్కులు, సీఈసీ గ్రూప్‌లో యశస్విని 500కు 421 మార్కులు సాధించారని పేర్కొన్నారు. కాకతీయ జూనియర్ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి ముందస్తుగా సిలబస్ పూర్తి చేస్తూ యూనిట్ వైస్ గా పరీక్షలు నిర్వహిస్తూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తూ మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవిబాబు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.